# * వైరాగ్యం *

* శ్రీ కె. సభా *

●

సౌందర్యం ఒలికిపోయే పూలతోటలో పరిమళం ప్రవహిస్తోంది. జాబిల్లి అమృత దృష్టిలో నీలిమబ్బుల నీడల్లో తరుశాఖలు హారతులెత్తుతుంటే ప్రకృతి జోలపాడుతోంది. ఆ సౌజన్యస్థానమే విమలానందుల నందనోద్యానవనం. విమల వినూత్న శోభలో ప్రతిఫలించే కళాగరిమకు ఆనందుడు దాసుడు. ఆ నవ్యదంపతుల జీవితములోని కాంతి గోళములు ప్రతిభావంతంగా వెలిగేయి. వారి ప్రణయకలాపాల్లో మాధుర్యం తొణికిసలాడింది. అంతకంటే అమరసుఖం వుందంటే దాన్ని పిచ్చిగా భావించాలి.

రెండువసంతాలు దొర్లుకుపోయినై.

విమల గర్భవతి. జిగేల్‌మని మెరసిపోయే బంగారు చెక్కిళ్ళు తెల్లబడినై. తారకల్లా వెలుగుతుండిన కళ్ళ కాంతులు అగాధాల్లో మిణుగురులైనై. తీర్చిదిద్దిన విగ్రహంలాంటి దేహఅమెరికలో యేదో వికృతం.

చలాకీతనం మందగించింది. హిమాలయాలు పైబడ్డట్టు యెక్కడబడితే అక్కడ లేవటం కష్టమయిపోయింది.

ఆహారం రుచించటంలేదు. నలుగురిలో తిరగటమంటే యేదో సిగ్గు వుదయిస్తుంది. దానికితగ్గట్టు స్నేహితురాండ్లు కనబడ్డచోటు అంతా "ఎన్నిమాసాలు ?" "బంగారంలాంటి కొడుకును కనాలి" యిలాంటి సూటిమాటల్ని విసిరివెడుతుండేవాళ్ళు.

ఏదోబాధ. భరించరాని సహింపరానిబాధ. ఆనందుడు విమల బాధను అనుభవించటంచూచి కష్టపట్టానికి బదులు సంతోషించేవాడు. ఆనాడే పుత్రోదయం జరుగుతుందని అతని ఆదుర్దా.

ఆనాడు సోమవారం. ఆనందుడు విమలపాటునిచూచి ఇంటివద్దే నిలిచిపోయాడు. ఆ దినం విమల తన ప్రకృతిని మఱచింది. అది యమయాతన. అంతకంటే బాధగాని ఆవేదనగాని శిక్షగాని మనంవిన్న పురాణాల్లోకన్న నాజీజం ఫాసిజంలో కంచు కాగడాపెట్టి కలయ వెదికించినా కనపడదు, వినపడదు. ఇంతకూ ఆ యమధర్మరాజుకు బుద్ధిమాంద్యం లేకుంటే యే నరకాలుమాత్రం యెందుకు ? పాపం చేసిన ప్రతివాడిని ఒకబిడ్డను కనేలాచేస్తే చాలదూ ? చిత్రగుప్తుడు సర్వం రాస్తాడుట. ఈ సలహాగూడా అందుకోటం మంచిది కాదా!

విమాలానందుల ప్రణయం ప్రతిఫలించింది. ఒక్క చిన్నారి పసినిసుగు అందాల బొమ్మలా చక్కని ఆకృతి.

(తరువాయి 18 వ పేజీలో)